క్లుప్తంగా

అభ్యుదయ అద్భుతం



పక్కి సాయి విజయ్‌ను అభినందిస్తున్న కరస్పాండెంట్ నాని మాస్టారు, ప్రిన్సిపాల్ శారద

బొబ్బిలి: పట్టణానికి చెందిన అభ్యుదయ హైస్కూల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు బుధవారం విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుతం సృష్టించారు. పాఠశాలలో చదివిన పక్కి సాయి విజయ్ 596 మార్కులతో ఉన్నత ఫలితం నమోదు చేశాడు. అలాగే 591 మార్కులతో వెన్నెల ప్రసన్న మంచి ఫలితం సాధించింది.అలాగే 585 మార్కులకు పైగా సాధించిన వారు 16 మంది, 580కి పైగా సాధించిన వారు 32 మంది, 570కి పైగా మార్కులు సాధించిన వారు 70 మంది విద్యార్థులున్నారు. ఈ ఏడాది ఫలితాల్లో వీరే కాకుండా 589 మార్కులు సాధించిన జి.యశ్వంత్ కుమార్, ఎం.యశస్వి, బి.కీర్తన, ఎస్.సాయి ప్రణయ, జి.జాహ్నవి ఉన్నారని కరస్పాండెంట్ మర్రాపు కూర్మినాయుడు(నాని మాస్టారు), ప్రిన్సిపాల్ చింత శారదలు తెలిపారు. ఫలితాలు వెలువడిన వెంటనే పట్టణంలోని పాఠశాల ప్రాంగణంలో ఒక్కొక్కరినీ కేటగిరీల వారీగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులను అభినందించారు.

శ్వేతాచలపతితో శతశాతం ఉత్తీర్ణత



సంజయ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్

బొబ్బిలి: స్థానిక శ్వేతాచలపతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల నుంచి 48 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హాజరు కాగా 39 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించారన్నారు. మొత్తంగా నూటికి నూరు శాతం విద్యార్థులు పదో తరగతి ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. వారిలో పాటోజు సంజయ్ 587 మార్కులు సాధించడంతో ప్రిన్సిపాల్ జార్జ్..ఆ విద్యార్థిని అభినందించారు.

సీఎం సహాయ నిధి అందజేత

బొబ్బిలి: మండలంలోని చిత్రకోట బొడ్డవలస గ్రామానికి చెందిన కునుకు వెంకట రమణ పిల్లలు హర్షిత్, సహస్రలకు వినికిడి సమస్య కోసం ఖరీదైన వైద్య ఖర్చులు కావడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. వారికి రూ.9.9లక్షల సీఎం సహాయనిధి మంజూరైంది. వాటిని ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కేకే రంగారావు బుధవారం కునుకు వెంకటరమణ కుటుంబసభ్యులకు అందజేశారు.

పరామర్శ



సూర్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ తలే రాజేష్

రేగిడి: వండానపేట గ్రామానికి చెందిన ముగడ రాముయాదవ్ కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ తలే రాజేష్ బుధవారం పరామర్శించారు. రాముయాదవ్ తండ్రి సూర్యనారాయణ ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. సూర్యనారాయణ చిత్రపటం వద్ద పూలువేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల కన్వీనర్ వావిలపల్లి జగన్మోహనరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు కరణం శ్రీనివాసరావు, సర్పంచ్‌లు వియ్యపు చక్రపాణి, కెల్ల మన్మథరావు, డాక్టర్ నరేంద్ర, ముంజేటి కిషోర్‌కుమార్ తదితరులు ఉన్నారు.

మురుగు సమస్య పరిష్కారం



తునివాడ కొత్తపేట వీధిలో రోడ్డుపై ఉన్న మురుగును తొలగించి స్థానికులతో మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి తులసీరాం

సాక్షి ఎఫెక్ట్...

రేగిడి: మండల పరిధిలోని తునివాడ గ్రామ కొత్తపేట వీధిలో మురుగు సమస్యను అధికారులు బుధవారం పరిష్కరించారు. ఈ నెల 23న 'రోడ్డుపైనే మురుగు' అనే శీర్షికన 'సాక్షి'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పంచాయతీ కార్యదర్శి అంపోలు తులసీరాం వీధిని పరిశీలించి ఆరుబయటకు మురుగువెళ్లేలా చర్యలు చేపట్టారు.

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల హవా

రాజాం:

పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. గత ప్రభుత్వ విద్యా సంస్కరణల ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని, నాడు–నేడు పనులతో పాఠశాలలకు సదుపాయాలు సమకూరాయని, పిల్లలు చక్కగా చదువుకుంటున్నారని పలువురు తల్లిదండ్రులు పేర్కొన్నారు.



జి.జ్యోత్స్న (573)



ఎం. హవిలా (580)



డోల నవదీప్ (584)



డోల కీర్తి (580)



కోడిశ వినూత్న (573)



మాచెర్ల జ్ఞానేశ్వరి (573)



ఎల్.శిరీష (585)



ఎస్. దిలీప్ (583)



పి.మౌనిక (578)

- రాజాం మండలం గురవాం కేజీబీవీ బాలికలు 89 శాతం ఉత్తీర్ణత సాధించారు. జి.జ్యోత్స్న–573, ఎస్.పల్లవి 552, ఎ.జీవిత 550 మార్కులు సాధించి ఔరా అనిపించారు. వీరిని ప్రిన్సిపాల్ సావిత్రి అభినందించారు.
- రాజాం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 207 మంది పరీక్షలు రాయగా, 147 మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలకు చెందిన ఎం.హవిలా 580 మార్కులతో టాపర్‌గా నిలిచింది. ఆమెను ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బి.శంకరరావుతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.
- డోలపేట జెడ్పీ హైస్కూల్‌కు చెందిన డోల నవదీప్ 584 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచారు. ఇదే పాఠశాలకు చెందిన డోల కీర్తి 580, కోడిశ వినూత్న 573, మాచెర్ల జ్ఞానేశ్వర 573 మార్కులు సాధించారు. 166 మంది పరీక్ష రాయగా 128 మంది ఉత్తీర్ణులైనట్లు హెచ్‌ఎం ఆర్‌వీజీఎన్ మురళీకృష్ణ తెలిపారు.
- రాజాం మండలం దోసరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 27 మందికి 23 మంది ఉత్తీర్ణులుకాగా, కె.అనీల్, కె.యామినిలు 572 మార్కులు సాధించారు. బొద్దాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 48 మందికి 33 మంది ఉత్తీర్ణులు కాగా, ఎం.ప్రవళిక 566 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది.
- కంచరాం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 102 మందికి 73 మంది ఉత్తీర్ణులుకాగా, 76 మార్కులతో కె.వరలక్ష్మి టాపర్‌గా నిలిచింది. పాగిరి జెడ్పీ హైస్కూల్‌లో 164 మందికి 142 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓలు ప్రవీణ్‌కుమార్, దుర్గారావు అభినందించారు.

సంతకవిటిలో...

మండలంలోని జావాం గ్రామానికి చెందిన లండ శిరీష పదోతరగతి ఫలితాల్లో 585 మార్కులు సాధించింది. అలాగే, సిరిపురం గ్రామానికి చెందిన సిరిపురపు దిలీప్ 583, మామిడిపల్లి గ్రామానికి చెందిన పున్నాన మౌనిక 578 మార్కులు సాధించారు.

రేగిడిలో...



కావ్యశ్రీ (574)

రేగిడి: పదోతరగతి ఫలితాల్లో కందిశ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వంజరాపు కావ్య 574 మార్కులు సాధించింది. రేగిడి జెడ్పీ హైస్కూల్‌లో 76 మందికి 71 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన పాలవలస సాయిశ్రీకి 573 మార్కులు వచ్చాయి.

- దేవుదళ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 33 మంది పరీక్ష రాయగా 30 మంది ఉత్తీర్ణత సాధించారు. బి.సాయికీర్తనకు 538 మార్కులు వచ్చాయి. లింగాలవలస జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 42 మందికి 40 మంది ఉత్తీర్ణత సాధించారు. దుమ్ముడి తులసి 557 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది. దేవుదళ కేజీబీవీ బాలికలు 34 మందికి 30 మంది ఉత్తీర్ణత సాధించారు. 538 మార్కులతో పాఠశాల టాపర్‌గా జి.అంజలి నిలిచింది. పనసలవలస జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 41 మందికి 27 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇనుమల శిరీష 561 మార్కులతో స్కూల్ టాపర్‌గా నిలిచింది.
- సంకిలి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 36 మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించగా, ఆవల రిషిత 567 మార్కులతో ప్రథమస్థానంలో నిలిచింది. ఉంగరాడ గురుకుల విద్యాలయానికి చెందిన 65 మందికి 60 మంది ఉత్తీర్ణత సాధించగా, అలికాన సాయి చరణ్ 556 మార్కులతో మెరిశాడు. ఏవీపురం జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 87 మందికి 64 మంది ఉత్తీర్ణులుకాగా, శాసపు పవన్‌కుమార్ 564 మార్కులు సాధించాడు. లక్ష్మీపురం జెడ్పీ హైస్కూల్ నుంచి 74 మందికి 68 మంది ఉత్తీర్ణత సాధించగా పండూరి అభిరామ్ 567 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. కందిశ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 25 మందికి 22 మంది ఉత్తీర్ణులయ్యారు. నెల్లి ప్రణవి 568 మార్కులతో స్కూల్‌టాపర్‌గా నిలిచింది.
- ఖండ్యాం జెడ్పీ హైస్కూల్ శతశాతం ఫలితాలు సాధించగా 567 మార్కులతో వావిలపల్లి సీతాలక్ష్మి టాపర్‌గా నిలిచింది. అంబఖండి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన 28 మందికి 25 మంది ఉత్తీర్ణత సాధించారు. 571 మార్కులతో వై.రమ్య పాఠశాల టాపర్‌గా నిలిచింది. వీరందరిని ఎంఈఓలో ఎంపీ ప్రవీణ్‌కుమార్, బి.ఎరకయ్యలు, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు అభినందించారు.

వంగరలో ఉత్తమ ఫలితాలు



జి.కుమారి(584)



డి.ప్రణతి(581)



పి.శ్రావణి(579)



బి.సౌమ్య(579)



ఎస్.జాహ్నవి(577)



ఎ.నవదీప్(576)

వంగర: మండలంలోని పలు జెడ్పీ ఉన్నతపాఠశాలల విద్యార్థులు పదోతరగతి పరీక్షల్లో సత్తాచాటారు. అరసాడలో 50 మందికి 48 మంది, కొప్పరలో 18 మందికి 16 మంది, ఎం.సీతారాంపురంలో 76 మందికి 69 మంది, మరువాడలో 19 మందికి 19 మంది, కోనంగిపాడు 13 మందికి 11 మంది, యూకేగుమ్మడ 16 మందికి 16 మంది, వంగర 88 మందికి 87 మంది ఉత్తీర్ణులయ్యారు. వంగర కేజీబీవీలో 40 మంది విద్యార్థులకు శతశాతం ఉత్తీర్ణత సాధించారు. మడ్డువలస డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో 75 మంది 73 మంది ఉత్తీర్ణత సాధించారు. వివేక్‌మాస్టర్ మైండ్స్ హైస్కూల్‌లో 46 మందికి శతశాతం, ఆర్‌సీఎం స్కూల్‌లో శతశాతం ఉత్తీర్ణత సాధించారు.

పదో తరగతి ఫలితాల్లో ముందంజ



ధర్మతేజ (582)



మధురిమ (570)



మణికంఠ (581)



రౌతు కిరణ్(581)

రామభద్రపురం: పదవ తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు సత్తా చాటారు. రామభద్రపురం మండలంలోని కొట్టక్కి ఉన్నత పాఠశాలకు చెందిన సామిరెడ్డి ధర్మతేజ 582 మార్కులు సాధించి మండల పరిధిలో ప్రథమస్థానంలో నిలవగా ఆరికతోట ఉన్నత పాఠశాలకు చెందిన కనకల మధురిమ 570 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలించింది. అలాగే రామభద్రపురం ఉన్నత పాఠశాలకు చెందిన రేగు భవాని 567 మార్కులు, మమ్ముల నవ్యశ్రీ 560, పొట్టంగి నాగేశ్వరి దేవి 559 మార్కులు సాధించారు.రొంపల్లి పాఠశాలకు చెందిన ఎస్ లక్ష్మీ రాజేశ్వరి 566 మార్కులు, బూశాయవలస కేజీబీవీకి చెందిన బి శ్రావణి 550 మార్కులు సాధించారు. మండలంలోని 8 ఉన్నత పాఠశాలల్లో 88.92 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణలయ్యారని ఎంఈవో తిరుమలప్రసాద్ తెలిపారు. ప్రతిభకనబరిచిన విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు.

బాడంగి మండలంలో..

పదోతరగతి ఫలితాలలో బాడంగి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు సత్తాచాటాయి. వాడాడ హైస్కూల్ 97శాతం ఫలితాలతో మండలంలోనే ప్రథమస్థానంలో నిలవగా గొల్లాది హైస్కూల్–89 శాతంతో ద్వితీయ, రేజేరుహైస్కూల్–88 శాతంతో తృతీయ స్థానంలో నిలిచాయి. వరుసగా బాడంగి హైస్కూల్ , గురుకులం –83శాతం, పాల్తేరు హైస్కూల్ –79,కోడూరు–78, కేజీబీవీ–77 శాతం ఫలితాలను సాధించాయని ఎంఈఓలు లక్ష్మణ దొర, రాజేశ్వరి తెలిపారు. అత్యధికమార్కులుసాధించిన వారిలో బాడంగి హైస్కూల్‌కు చెందిన గొట్టాపు మణికంఠ, రౌతు కిరణ్–581 మార్కులతో మండలంలోనే ప్రథమ స్థానంలో నిలవగా, పాల్తేరు హైస్కూల్‌కు చెందిన పి.గింతాంజలి, రేజేరు హైస్కూల్‌కు చెందిన బి.వేణు, హరిత –579మార్కులతో ద్వితీయస్థానంలోను, పాల్తేరు హైస్కూల్‌కు చెందిన పి.గీతాంజలి–579మార్కులతో తృతీయ స్థానంలో నిలించింది. వారిని సంబంధిత హెచ్‌ఎంలు, గ్రామస్తులు అభినందించారు.

తెర్లాంలో..



తెర్లాం: 585 మార్కులు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థిని వెంపడాపు నిహారికను అభినందిస్తున్న ఎంఈవో త్రినాధరావు, ప్రిన్సిపాల్ జ్యోతిలక్ష్మి

పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మండలంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే పైచేయిగా నిలిచారు. పెరుమాళి ఏపీ మోడల్ స్కూల్‌లో చదివిన వెంపడాపు నిహారిక 600కి 585 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. తెర్లాం హైస్కూల్‌లో చదివిన గేదెల హేమంత్‌కుమార్ 578మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని, నందబలగ హైస్కూల్‌లో చదివిన ఈదుబిల్లి సాత్విక్ 577 మార్కులతో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. పెరుమాళి మోడల్ స్కూల్‌లో చదివిన వెంపడాపు కార్తీక్ 574మార్కులు, కరిమజ్జి గణేష్ 574మార్కులు సాధించి నాలుగో స్థానంలో నిలిచారు. మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో 569మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 520మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 91.38శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో త్రినాధరావు తెలిపారు.



హేమంత్‌కుమార్ (578)



ఈదుబిల్లి సాత్విక్ (577)



వెంపడాపు కార్తీక్ (574)

బొబ్బిలిలో..



విష్ణువర్ధన్ (584)



కరిమజ్జి గణేష్ (574)

బొబ్బిలిరూరల్: మండలంలోని పక్కి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని కె. లావణ్య 592 మార్కులతో మండలంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. వ్యవసాయ కుటుంబానికి చెందిన సత్యనారాయణ, వెంకటలక్ష్మిల కుమార్తె లావణ్య ప్రైవేట్ పాఠశాలలను కాదని ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమమైన ఫలితాన్ని సాధించింది. అలాగే పారాది జెడ్పి పాఠశాలలో పదో తరగతి చదివిన విద్యార్థి మీసాల విష్ణువర్ధన్ 584 మార్కులతో రెండో స్థానాన్ని సాధించాడు. మండలంలోనే ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

ప్లాన్ల మంజూరులో ఎల్‌టీపీలే కీలకం



టౌన్‌ప్లానింగ్ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న టౌన్‌ప్లానింగ్ ఆర్డీ నాయుడు

రాజాం సిటీ: ఇంటి ప్లాన్ మంజూరులో ఎల్‌టీపీలు (ప్లానర్లు) అధికారుకు, సంబంధిత యజమానికి వారధిలా వ్యవహరించాలని టౌన్ ప్లానింగ్ ఆర్‌డీ పొనుగంటి నాయుడు అన్నారు. రాజాం మున్సిపల్ కార్యాలయంలో రాజాం, పాలకొండ మున్సిపల్ ప్లానర్స్, సచివాలయ కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాన్‌కోసం పొందుపర్చిన డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే సాయంత్రానికే ప్లాన్ వస్తుందని తెలిపారు. అంతకుముందు కమిషనర్ రామప్పలనాయుడు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా పాలకొండ రోడ్డులో 66, చీపురుపల్లి రోడ్డులో 62 స్ట్రక్చర్స్ దెబ్బతిన్నట్లు గుర్తించామని, సంబంధిత యజమానులకు ప్రభుత్వ పరంగా పరిహారం అందించేందుకు ఆర్డీ అనుమతి ఇచ్చారన్నారు. కూడళ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో టీపీఓ తేజేశ్వరరావు, సర్వేయర్ సత్యనారాయణ, రాజాం, పాలకొండ మున్సిపాలీల టౌన్‌ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టీపీలు పాల్గొన్నారు.

90 శాతం ఉత్తీర్ణత

సంతకవిటి: మండలంలోని 9 జెడ్పీ, ఒక కేజీబీవీ, 3 ప్రైవేట్ పాఠశాలల నుంచి మొత్తం 655 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా బుధవారం విడుదలైన ఫలితాల్లో 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు బి.శాంతకుమారి, సీహెచ్ భాస్కరరావు తెలిపారు. 59 మంది ఫెయిల య్యారన్నారు. బొద్దూరు పాఠశాలకు చెందిన జి.నేహ 579 మార్కులతో స్కూల్‌టాపర్‌గా నిలిచింది.



సంతకవిటి: అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న బొద్దూరు హెచ్‌ఎం మల్లేశ్వరరావు

ఘనంగా ప్రపంచ పుస్తక దినోత్సవం



తెర్లాం గ్రంథాలయంలో జరిగిన ప్రపంచ పుస్తక దినోత్సవంలో పాల్గొన్న ఎంఈవో త్రినాథరావు, లైబ్రేరియన్ కృష్ణమూర్తి

తెర్లాం: మండల కేంద్రం తెర్లాంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ సీహెచ్.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయంలో ఉన్న అన్ని రకాల పుస్తకాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈవో త్రినాథరావు మాట్లాడుతూ పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మంచి జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. లైబ్రేరియన్ కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని వయస్సుల వారు చదవగలిగే పుస్తకాలు ఉన్నాయని, ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని కోరారు. కార్యక్రమంలో తెర్లాం–5 అంగన్‌వాడీ కార్యకర్త వై.శ్రీదేవి, హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొబ్బిలిలో...

బొబ్బిలి: స్థానిక శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక దినోత్సవాన్ని నిర్వహించారు. పుస్తక ఆవిర్భావం, చరిత్ర, పరిణామాలను యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు కె.విజయగౌరి ఈ సందర్భంగా వివరించారు. మానవ మనుగడ, చరిత్ర, శాస్త్రాలకు పుస్తకాలే ఆధారాలని తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లైబ్రేరియన్ స్వర్ణలత, రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీరామమూర్తి, పాఠకులు పాల్గొన్నారు.

మద్యపానంతో జీవితాలు చిత్తు

వంగర: మద్యపానంతో జీవితాలు చిత్తు అవుతాయని ఎంఈఓ పి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. మడ్డువలస ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఫేర్‌వెల్‌డే నిర్వహించారు. మద్యపానం వల్ల కలిగే అరిష్టాలను వివరిస్తూ విద్యార్థుల ఇచ్చిన ప్రదర్శనను తిలకించి అభినందించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీరామ్‌మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

రాజాం సిటీ: జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం ప్రకటిస్తూ బీజేపీ నాయకులు బుధవారం రాత్రి రాజాంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఇది పిరికిపందల చర్యని, ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు.

పదోతరగతిలో పాగిరి విద్యార్థుల ప్రతిభ

రాజాం సిటీ: పదోతరగతి ఫలితాల్లో పాగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. లావేటి లక్ష్మణరావు 588, గోక కుమార్‌రాజ్ 582, జడ్డు ద్రాక్షాయని 578 మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన 41 మంది 500కు పైబడి మార్కులు సాధించినట్లు హెచ్‌ఎం ఎందువ సత్యారావు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులతో కలిసి అభినందించారు.



రాజాం సిటీ: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



రాజాం సిటీ: మండల టాపర్‌గా నిలిచిన లక్ష్మణరావుతోపాటు పాఠశాలలో ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులు

బొబ్బిలి డివిజన్‌లో 86.81 శాతం ఉత్తీర్ణత

బొబ్బిలి: బొబ్బిలి ఉప విద్యా శాఖ పరిధిలో గల 77 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో 86.81 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. బొబ్బిలి మండలంలోని 18 పాఠశాలల్లో 896 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరవగా 773 మంది ఉత్తీర్ణత సాధించినట్లు డిప్యూటీ ఈఓ కె.మోహన రావు తెలిపారు. అలాగే బాడంగి మండలంలో 9 పాఠశాలలకు గాను 450 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 383 మంది, తెర్లాం మండలంలో13 పాఠశాలలకు చెందిన 475 మంది విద్యార్థులకు గాను 430 మంది, రామభద్రపురం మండలంలో ఏడు పాఠశాలల్లోని 417 మందికి 369 మంది, దత్తిరాజేరులో 11 పాఠశాలల్లోని 422 మంది విద్యార్థులకు గాను 401మంది, గజపతినగరం మండలంలో 8 పాఠశాలల్లోని 426 మందికి 417 మంది, మెంటాడ మండలంలో 11 పాఠశాలల్లోని 424 మంది విద్యార్థులకు గాను 361 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెందారని డిప్యూటీ ఈఓ తెలిపారు.

బాలికోన్నత పాఠశాలలో 74.62శాతం

స్థానిక బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 67 మంది విద్యార్థినులు హాజరవగా 50 మంది ఉత్తీర్ణులయ్యారు. హిందీలో నూరుశాతం, సోషల్‌లో 92.53 శాతం ఉత్తీర్ణత సాధించారు.

వేణుగోపాల పురపాలక పాఠశాలలో 71శాతం

పట్టణంలోని గొల్లపల్లి వేణుగోపాల మున్సిపల్ పాఠశాలలో 102 మంది పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణత సాధించారు.

గురుకుల విద్యార్థులకు 588 మార్కులు

పట్టణంలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో పరీక్ష రాసిన పి.ప్రకాష్‌కు 588మార్కులు, వి చరణ్ తేజకు 588 మార్కులు వచ్చాయి. దీంతో అక్కడి ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

రాజాం: పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని పబ్లిక్ హెల్త్ జిల్లా ఈఈ జ్యోతి అన్నారు. రాజాం పట్టణంలో తాగునీటి సరఫరాపై బుధవారం ఆరా తీశారు. పట్టణ శివారు గ్రామాల్లోని ప్రజలతో మాట్లాడి వివరాలు సేకరించారు. నాగావళి నదీతీరంలోని పంపుహౌస్‌లు పరిశీలించారు. ఈ వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉందని, తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ జె.రామప్పలనాయుడుకు సూచించారు. కార్యక్రమంలో డీఈఈ బి.ఈశ్వర్, ఏఈ వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

బెంచీల ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్...

9వ తరగతి గదిలో ఏర్పాటు చేసిన బెంచీలపై కూర్చున్న విద్యార్థులు

రామభద్రపురం: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 770 మంది విద్యార్థులకు ఒక్క తరగతి గదిలో కూడా కూర్చునేందుకు ఒక్క బెంచీ కూడా లేదు. విద్యార్థులంతా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు టీచర్లు బోధిస్తున్న పాఠాలు నేలమీద కూర్చునే వినాలి. దీంతో గంటల కొద్దీ నేలమీద కూర్చుని ఉండాలంటే ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు 'నేలే గతి' శీర్షికన ఫిబ్రవరి 29వ తేదీన సాక్షి కథనం ప్రచురించింది. ఆ కథనంపై స్పందించిన హెచ్‌ఎం కె. కామేశ్వరరావు, ఉపాధ్యాయులు కలిసి 70 బెంచీలు తయారు చేయించి తరగతి గదుల్లో ఏర్పాటు చేశారు.

ఇసుక వాహనాలకు జరిమానా

బొబ్బిలి రూరల్: మండలంలోని పారాది గ్రామం వద్ద వేగావతి నదిలో అక్రమంగా జేసీబీతో ఇసుకను తవ్వి తరలిస్తున్న మూడు వాహనాలను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు ఇసుకను తవ్వుతుండగా తహసీల్దార్ ఎం.శ్రీను ఆదేశాలతో ఆర్ఐ కొల్లి రామకుమార్ రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీని పట్టుకున్నారు. అక్రమ పట్టుకున్న వాహనాలకు రూ.70 వేల జరిమానా విధించారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు

వంగర: గ్రామీణ ప్రాంత రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని రాజాం వెలుగు ఏసీ ఎ.చిరంజీవి అన్నారు. స్థానిక రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో బుధవారం సమావేశమయ్యారు. కూరగాయలు, పువ్వులు పండించేందుకు షెడ్‌నెట్స్ ఏర్పాటు, చేపల పెంపకం, మదర్ పౌల్ట్రీ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆయన వెంట ఏపీఎం టి.మంగమ్మ ఉన్నారు.